అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 12, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :05 | పేజీలు :05

## నోటాపై తలోమాట

- కాంగ్రెస్ నో.. బీఆర్ఎస్ ఎస్..
- ఇప్పుడే చెప్పలేమన్న బీజేపీ
- రాజకీయ పార్టీల ఒపీనియన్ తీసుకున్న ఈసీ
- ఏకగ్రీవాలకు లైన్ క్లియర్ !

02

## ధాన్యం కేటాయింపుల్లో అక్రమాలు?

- ఒక ఆవరణలో రైస్ మిల్లు ఒకటే ఉండగా రెండు ఉన్నట్లు ధాన్యం కేటాయింపులు
- రెండు మిల్లుల పేర కేటాయించిన ధాన్యం ఒకే మిల్లులో నిల్వ
- సుమారు 1200 టన్నుల ధాన్యం మాయం
- సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో వెల్లడి

03

# అఫిడవిట్‌పై ఆత్మల సంతకాలు!



## విలువైన స్థలంపై భూ కబ్జాదారుల కన్ను

రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. రికార్డులు సక్రమంగా లేని భూములను గుర్తించి సొంతం చేసుకోవడానికి రంగంలోకి దిగుతున్నారు. ఇందుకోసం తమ లక్ష్యాన్ని రీచ్ కావటానికి ప్లాన్ ఏ, ప్లాన్ బీ రూపొందించుకుంటున్నారు. ప్లాన్ ఏ లో ప్రస్తుతం భూమికి యజమానులుగా ఉన్న వారిని ఎంతో కొంత డబ్బు తీసుకొని వదిలి వెళ్లాలని బెదిరిస్తున్నారు. ఏదేమైనా తాము ఖాళీ చేయమని చెప్పటంతో ప్లాన్ బీ తెరపైకి తెస్తున్నారు. ప్లాన్ బీ అమలు చేసి తాము కన్నేసిన భూములను దక్కించుకుంటున్నారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు చనిపోయిన వారిని బతికి ఉన్నట్లు రికార్డులు సృష్టించి భూకబ్జాదారులకు పనిచేసి పెడుతున్నారు. అక్రమార్జన కోసం భూముల యజమానులకు తీరని అన్యాయం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ఇదే జరిగింది. ఆత్మలు వచ్చాయి. తహసీల్దార్ ఎదుట హాజరై అఫిడవిట్ పై సంతకం చేశాయి. వాటిని పరిశీలించిన తహసీల్దార్ ఒకే చెప్పాడు. ఇంకేముంది రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమి పేరు బదలాయింపు జరిగింది. సాదాబైనామాల ద్వారా పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న వారి నోట్లో మట్టి పడింది. ఆ భూమి కబ్జాదారుల పరమైంది.

-అక్షరదర్బార్, హనుమకొండ

- వదిలి వెళ్లాలని స్థలం యజమానులకు బెదిరింపులు
- ససేమిరా అనటంతో ప్లాన్ బీ అమలు
- చనిపోయిన పట్టాదారు వారసురాలిగా తెరపైకి ఓ మహిళ పేరు
- ఆమె పేర ఆస్తి మార్పిడి చేసే అభ్యంతరం లేదని మృతి చెందిన వారసుల పేర అఫిడవిట్ ల సృష్టి
- తన ముందు హాజరైనట్లు తహసీల్దార్ చనిపోయిన వారి పేర స్టేట్ మెంట్
- భూకబ్జాదారుల పరమైన రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమి
- సమాధులే సాక్ష్యాలుగా అక్రమ రిజిస్ట్రేషన్

02

## నెగ్గాల్సిందే..



- స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీల గురి
- ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- శ్రేణులను సమాయత్తపరుస్తున్న నేతలు
- క్యాడర్, లీడర్లను కార్యోన్ముఖులను చేస్తున్న ఎమ్మెల్యేలు
- నియోజకవర్గాలు, మండలాల్లో సన్నాహక సమావేశాలు
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- సర్వం సిద్ధంచేసిన అధికార యంత్రాంగం


05

## ఆకేరుపై నజర్

- సీఎం ఆదేశాలతో రంగంలోకి పోలీసులు
- వాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్నతాధికారుల పర్యటన
- నిన్న మానుకోట జిల్లాలో ఎస్పీ రాంనాథ్ కేకన్..
- ఇవాళ వరంగల్ జిల్లాలో సీపీ అంబర్ కిషోర్ ఝా..
- క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపుల పరిశీలన
- అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి
- అధికారులకు పోలీస్ బాస్‌ల కీలక ఆదేశాలు

03





## తల్లులకు మొక్కులు

- ఘనంగా ప్రారంభమైన మేడారం మినీ జాతర
- మండమెలిగె పండుగతో అంకురార్పణ
- నాలుగు రోజులపాటు వైభవంగా నిర్వహణ
- భారీగా తరలివచ్చిన భక్తులు
- రెండు వందల ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- ములుగు ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో బందోబస్తు
- జాతర విధుల్లో 1000 మంది పోలీసులు..

04

బుధవారం
12.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక




# అఫిడవిట్ పై ఆత్మల సంతకాలు!

- విలువైన స్థలంపై భూకబ్జాదారుల కన్ను
- వదిలి వెళ్లాలని స్థలం యజమానులకు బెదిరింపులు
- ససేమిరా అనటంతో ప్లాన్ బీ అమలు
- చనిపోయిన పట్టాదారు వారసురాలిగా తెరపైకి ఓ మహిళ పేరు
- ఆమె పేర ఆస్తి మార్పిడి చేస్తే అభ్యంతరం లేదని మృతి చెందిన వారసుల పేర అఫిడవిట్ ల సృష్టి
- తన ముందు హాజరైనట్లు తహసిల్దార్ చనిపోయిన వారి పేర స్టేట్ మెంట్
- భూకబ్జాదారుల పరమైన రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమి
- సమాధులే సాక్ష్యాలుగా అక్రమ రిజిస్ట్రేషన్

అక్షరదర్బార్, హనుమకొండ : రెవెన్యూ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో భూ కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. రికార్డులు సక్రమంగా లేని భూములను గుర్తించి సొంతం చేసుకోవడానికి రంగంలోకి దిగుతున్నారు. ఇందుకోసం తమ లక్ష్యాన్ని రీచ్ కావటానికి ప్లాన్ ఏ, ప్లాన్ బీ రూపొందించుకుంటున్నారు. ప్లాన్ ఏ లో ప్రస్తుతం భూమికి యజమానులుగా ఉన్న వారిని ఎంతో కొంత డబ్బు తీసుకొని వదిలి వెళ్లాలని బెదిరిస్తున్నారు. ఏదేమైనా తాము ఖాళీ చేయమని చెప్పటంతో ప్లాన్ బీ తెరపైకి తెస్తున్నారు. ప్లాన్ బీ అమలు చేసి తాము కన్నేసిన భూములను దక్కించుకుంటున్నారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు చనిపోయిన వారిని బతికి ఉన్నట్లు రికార్డులు సృష్టించి భూకబ్జాదారులకు పనిచేసి పెడుతున్నారు. అక్రమార్జన కోసం భూముల యజమానులకు తీరని అన్యాయం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ఇదే జరిగింది. ఆత్మలు వచ్చాయి. తహసిల్దార్ ఎదుట హాజరై అఫిడవిట్ పై సంతకం చేశాయి. వాటిని పరిశీలించిన తహసిల్దార్ ఓకే చెప్పాడు. ఇంకేముంది రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమి పేరు బదలాయింపు జరిగింది. సాదాబైనామల ద్వారా పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న వారి నోట్లో మట్టి పడింది. ఆ భూమి కబ్జాదారుల పరమైంది.

### - ఏమి జరిగిందంటే

వరంగల్– హైదరాబాద్ హైవేలో కాజీపేట మండలంలోని రాంపూర్ గ్రామం వద్ద భూముల ధరలు మండిపోతున్నాయి. ఇక్కడ ఒక ఎకరం ధర రూ.కోట్లలో పలుకుతుంది. అయితే రికార్డులు సరిగా లేని ఓ కుటుంబానికి చెందిన విలువైన వ్యవసాయ భూమిపై రెండేళ్ల క్రితం కబ్జాదారుల కన్ను పడింది. దీని వివరాలు సేకరించారు. సర్వే నంబర్లు 438/1/1లో 10 గుంటలు, 438/1/2లో 10 గుంటలు, 438/1/3లో 20 గుంటలు, 438/1/4లో 19 గుంటలు ఉన్నట్లు కనుగొన్నారు. ఈ 1.29 ఎకరాల భూమి విలువ రూ.కోట్లు. ప్రస్తుతం ఈ భూమికి యజమానులుగా ఉన్నవారు సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి తమ పూర్వీకుల నుంచి అనుభవిస్తున్నట్లు గుర్తించారు. వారసత్వంగా సాగు చేసుకుంటున్న ఈ భూమి రెవెన్యూ రికార్డుల్లో మాత్రం దశాబ్దాల క్రితం చనిపోయిన వ్యక్తి పేర్లతోనే ఉంది. పట్టాదారుల కాలంలో ఉన్న వారి బంధువులు, ప్రస్తుతం భూమిని అనుభవిస్తున్న వారికి మధ్య ఎలాంటి గొడవ లేదని తెలుసుకున్న భూకబ్జాదారులు పక్కా ప్లాన్ తయారు చేశారు. తొలుత ఎంతో కొంత క్యాష్ తీసుకొని వదిలి వెళ్లాలని ఈ భూమి సాగు చేసుకుంటున్న యజమానులను బెదిరించారు. తమకు ఉన్న ఆస్తి ఇదేనని ఖాళీ చేసి వెళ్లమని భూమి యజమానులు చెప్పడంతో కబ్జాదారులు ప్లాన్ బీ అమల్లోకి తెచ్చారు. కాజీపేట తహసిల్దార్ ను సంప్రదించి ఎలాగైనా తమకు ఆ భూమి దక్కేలా చేయాలని సహకరించాలని కోరారు. లొసుగులపై చర్చించి డీల్ కుదుర్చుకున్నారు.

**- తహసీల్దార్ స్కెచ్ -**

ఏమేం పత్రాలు కావాలో తహసిల్దార్ తనను అప్రోచ్ అయిన భూకబ్జాదారులకు చెప్పారు. దీంతో పట్టాదారు ఇంటి పేరు కలిసే వారిని, దూరపు బంధువులను కలిసి చివరకు వృద్ధాప్యంతో ఉన్న సండ్ర చంద్రమ్మ భర్త పేరు రామచంద్రయ్య అలియాస్ రామచంద్రం అనే మహిళను పట్టాదారు భార్యగా తెరమీదకు తీసుకొచ్చారు. ఆమె పేరుతో తతంగం నడిపారు. మొత్తం భూమి ఆమె పేరు మీదకు తీసుకొచ్చేందుకు పథకం రచించారు. ఈ క్రమంలో పట్టాదారిగా ఉన్న సంర రామచంద్రయ్యతో పాటు ఆ భూమికి వారసులుగా ఉన్నవారు అందరు కూడా రామచంద్రయ్య భార్య పేరు మీదకు ఆస్తి మార్పిడి చేస్తే తమకు అభ్యంతరం లేదని, ఇది తాము పూర్తిగా స్పృహలో ఉండి చెబుతున్న విషయం అని సండ్ర ఆంధ్రయ్య, సండ్ర సాల్మన్, సండ్ర ఐలయ్య, సండ్ర గట్టుమల్లు విడివిడిగా అఫిడవిట్లను 2021 నవంబర్ 15న కాజీపేట తహసిల్దార్ ముందు హాజరై అందజేశారు. వారి స్టేట్మెంట్ రికార్డు చేసుకున్న తహసిల్దార్ లిఖితపూర్వక అంగీకారం కోసం వారి అఫిడవిట్ తీసుకున్నారు. విశేషమేమిటంటే అప్పుడవిట్లు అందజేసినట్లు చెబుతున్న సండ్ర ఆంధ్రయ్య, సండ్ర సాల్మన్, సండ్ర ఐలయ్య, సండ్ర గట్టుమల్లు అంతకుముందు కొన్నేళ్ల క్రితమే చనిపోయారు. రేపటి సంచికలో ఈ నలుగురు ఎప్పుడు మృతి చెందారు, ఆత్మల సంతకాల తర్వాత జరిగిందేమిటనే వివరాలు.

# మరోసారి కుల గణన..

- ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో మరోమారు కుల గణన జరుగనున్నది. ఈనెల 16–28 తేదీల మధ్య కుల గణన నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం మీడియాకు చెప్పారు. కుల గణన సర్వేలో పాల్గొనని 3.1 శాతం వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అటుపై అసెంబ్లీ ఆమోదంతో శాసనం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మార్చి మొదటి వారంలో కేబినెట్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదించేలా కృషి చేస్తాం అని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# మూడెకరాల వరకు రైతు భరోసా రిలీజ్..

- అన్నదాతల ఖాతాల్లో రూ. 1, 230 కోట్లు జమ
- ఇప్పటి వరకు 3, 487.25 కోట్లు విడుదల

అక్షరదర్బార్, హైదరాబాద్: రేవంత్ రెడ్డి సర్కార్ రైతుభరోసా నిధులను వరుసగా రిలీజ్ చేస్తోంది. తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద జనవరి 27న 563 గ్రామాల్లోని రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం జమ చేసింది. ఆ తర్వాత ఒక్క ఎకరం, తర్వాత రెండు ఎకరాలున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. తాజాగా బుధవారం మూడు ఎకరాలు వరకు ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులు జమ చేసినట్టు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రూ.1,230 కోట్లు జమ చేసింది. మొత్తంగా ఇప్పటి వరకు 3, 487.25 కోట్లు రిలీజ్ చేసింది.

# రూ. 20 వేలు జరిమానా..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఫోర్ట్ రోడ్‌లో గల రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ యాజమాన్యానికి రూ.20 వేలు జరిమానా విధించినట్టు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. బల్దియా శానిటేషన్ అధికారులు, ప్లాస్టిక్ రైడ్ బృందం సంయుక్తంగా బుధవారం ఫోర్ట్ రోడ్‌లోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన బిర్యానిని గుర్తించారు. అంతేగాక అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహణ కొనసాగుతున్నట్లు తేల్చారు. మరోమారు ఇది పునరావృతం అయితే సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సు రద్దు చేస్తామని సీఎంహెచ్ఓ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏంహెచ్వో డాక్టర్ రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, హెల్త్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.



రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ లో తనిఖీ చేస్తున్న బల్దియా ముఖ్య ఆరోగ్యాధి కారి డాక్టర్ రాజారెడ్డి

# సురేష్ హాస్పిటల్ ఔదార్యం..

అక్షర దర్బార్, కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రానికి చెందిన తోట రవిని ఇటీవల ఇసుక లారీ ఢీ కొనగా ఆ ఘటనలో రెండు కాళ్లు పూర్తిగా కోల్పోయి అచేతన స్థితిలో ఉండిపోయాడు.. ఈ నేపథ్యంలో స్పందించిన సురేష్ హాస్పిటల్ యజమాని సురేష్ రెడ్డి నెలకు సరిపోయే రైస్ బ్యాగ్ ను అందించి ఔదర్యం చాటుకున్నాడు.రాబోయే రోజుల్లో హాస్పిటాలిటీకి సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా దగ్గరుండి చూసుకుంటానని సురేష్ రెడ్డి హామీ ఇచ్చాడు.



# నోటాపై తలోమాట

- కాంగ్రెస్ నో.. బీఆర్ఎస్ ఎస్..
- ఇప్పుడే చెప్పలేమన్న బీజేపీ..
- రాజకీయ పార్టీల ఒపీనియన్ తీసుకున్న ఈసీ
- ఏకగ్రీవాలకు లైన్ క్లియర్ !

అక్షరదర్బార్, హైదరాబాద్: త్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట నోటాతో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపాదన ఈసారి అమల్లోకి రావడం లేనట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటాను ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాలని ఈసీ భావిస్తున్న తరుణంలో ఈ అంశంపై ఇవాళ తెలంగాణ ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశమైంది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు, టీడీపీ, జనసేన ప్రతినిధులు హాజరై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఈ తరహా విధానం ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ ఈ విధానం అమలు చేయడంపై పార్టీల అభిప్రాయాలను ఈసీ సేకరించింది. అయితే ఈసీ మీటింగ్‌తో ఈసారి ఈ విధానం అమల్లోకి వస్తుందని చర్చ జరుగుతోంది. పార్టీల అభిప్రాయాలను ఎల్లుండి వరకు లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఈసీ సూచించింది. సమావేశంలో నోటా అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహించడం ఖర్చుతో కూడుకున్న అంశం అని అభిప్రాయపడింది. బీఆర్ఎస్ ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదిరింపులు, బల ప్రదర్శన చేసే అవకాశం ఉందని నోటా అభ్యర్థిగా పరిగణించడాన్ని సమర్థించింది. ఏకగ్రీవ ఎన్నికలపై సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున తమ అభిప్రాయం చెప్పలేమని బీజేపీ తెలిపింది.



# పల్లెల్లో స్థానిక సందడి

- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహుల ఆరాటం
- ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు ముమ్మర యత్నాలు

అక్షర దర్బార్,తొర్రూరు : ఇంకా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాలేదు. ఎన్నికలెప్పుడు జరుగుతాయో స్పష్టత లేదు. బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలలేదు. ప్రచారం మొదలు పెట్టలేదు. కానీ తొర్రూరు మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ సందడి నెలకొంది. రేపో,మాపో ఎన్నికలు జరుగుతున్నాయా అనేలా పరిస్థితులు ప్రతిబింబిస్తున్నాయి. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి పార్టీలకు మద్దతు లభిస్తుంటుంది. కానీ ఎన్నికల ప్రక్రియ తెరమీదకు రాకముందే గ్రామాల్లో బరిలో నిలిచే వారి మద్దతు కోసం గ్రామంలో ముఖ్య నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఏకగ్రీవం కోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామ పెద్దల తీర్మానాల మేరకు ఎన్నికలు జరగనున్నాయి. మరి కొన్ని గ్రామాల్లో నువ్వా..?నేనా..? అనే రీతిలో పోటీ నెలకొంది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు సైతం ఈసారి గెలిచేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రజలు సైతం సానుభూతి వ్యక్తం చేస్తూ గెలిపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు పోటాపోటీగా అగ్రనేతలను కలిసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గ నాయకుల మద్దతు కోసం ఆశావహులు ఎవరికి వారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. శుభాలకు, అశుభాలకు హాజరవుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత ఎన్నికల్లో పార్టీల గెలుపు కోసం విశేషంగా శ్రమించిన నాయకులు పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు.

### సన్నాహక సమావేశాలు

గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావహులు తమకు అనుకూలంగా మద్దతుగా నిలిచే వారిని ఓ చోట చేర్చి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, యువజన సంఘాల సభ్యులు మద్దతు కూడగడుతూ తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

### మద్దతు కోసం మందు పార్టీలు

గ్రామపంచాయతీ ఎన్నికల పోటీలో నిలిచేందుకు తహతహలాడుతున్న సర్పంచ్ అభ్యర్థులు గ్రామాల్లో మందు పార్టీలు ఏర్పాటు చేస్తున్నారు. వృద్ధులు, యువకులు, యువజన, కుల సంఘాల సభ్యులను ప్రలోభపరిచేందుకు మందు పార్టీలను ఆశ చూపుతున్నారు. మద్యం ప్రియులు సైతం ఆశావహులను సద్వినియోగం చేసుకుంటూ నిత్యం ముక్క, సుక్కతో ఎంజాయ్ చేస్తున్నారు.



ఆకేరు వాగును పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ అధికారులు

- సీఎం ఆదేశాలతో రంగంలోకి పోలీసులు
- వాగు పరివాహక ప్రాంతాల్లో ఉన్నతాధికారుల పర్యటన
- నిన్న మానుకోట జిల్లాలో ఎస్పీ రాంనాథ్ కేకన్..
- ఇవాళ వరంగల్ జిల్లాలో సీపీ అంబర్ కిషోర్ ఝా..
- క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపుల పరిశీలన
- అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి
- అధికారులకు పోలీస్ బాస్‌ల కీలక ఆదేశాలు

# ఆకేరుపై నజర్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : ఉమ్మడి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సీఎం ఆదేశాలతో ఎక్కడికి అక్కడ తనిఖీలు చేపడుతూ అక్రమార్కులను హడలెత్తిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలో ప్రధాన వాగుగా ఉన్న ఆకేరుపై ప్రత్యేక దృష్టి సారించారు. నిన్న మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్ జిల్లాలోని నర్సింహులపేట, చిన్నగూడూరు మండలాల్లో ప్రవహిస్తున్న ఆకేరు వాగును పరిశీలించారు. ఈక్రమంలోనే ఇవాళ.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా రంగంలోకి దిగారు. వరంగల్ జిల్లాలోని ఆకేరు పరివాహక ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంప్‌లను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన వారికే ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందని, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదుచేయాలని అధికారులను ఆదేశించారు.

### ఇష్టారాజ్యం..

ఆకేరు వాగు నుంచి పెద్దఎత్తున ఇసుక అక్రమంగా రవాణా అవుతోందని గతంలో నుంచి ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. మానుకోట జిల్లా నర్సింహులపేట, నెల్లికుదురు, చిన్న గూడూరు మండలాలతోపాటు వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, ఐనవోలు మండలాల్లో వాగు పరివాహక ప్రాంతంలో జేసీబీ యంత్రాలతో ఇసుకను, మట్టినీ తోడేస్తూ వందలాది ట్రాక్టర్లతో పట్టణాలకు తరలిస్తున్నారు. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన మహబూబాబాద్ ఎస్పీ రాంనాథ్ కేకన్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ వాగుపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. వరుసగా ఇద్దరు ఆఫీసర్లు రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానిక అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించారు.

### కఠిన చర్యలు : వరంగల్ సీపీ

ఆకేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను సీపీ ఇవాళ పరిశీలించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని, అనుమతులు లేకుండా పట్టుబడితే చర్యలు తీసుకోవాలని ఎస్సైలు, సీఐలను ఆదేశించారు.

# బీజేపీలో చేరిన ప్రముఖ న్యాయవాది

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



బీజేపీలో చేరిన వేముల సుధారాణి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది వేముల సుధారాణి బీజేపీలో చేరారు. బుధవారం హనుమకొండలో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే పి. డాక్టర్ కాళీ ప్రసాద్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, మాజీ పరకాల మున్సిపల్ చైర్మన్ మార్త రాజ భద్రయ్య, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, ఆకుల రాంబాబు, మెంతుల సురేష్, గాజుల రంజిత్, సంగీత, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

- పరకాల కమిషనర్ కు వినతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల దళిత కాలనీలో సమస్యలను పరిష్కరించాలని పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ కు పరకాల అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బొచ్చు సారయ్య ఇంటి దగ్గర నుండి పట్టు పరిశ్రమ వరకు సిసి రోడ్డు వేసి సైడ్ డ్రైనేజీ నిర్మించాలని, దళిత కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో పాఠశాలలోకి కుక్కలు, పందులు ,కోతులు రావడంతో విద్యార్థులు భయపడి పాఠశాలకు రావడం లేదని కాంపౌండ్ గోడ కట్టించి పాఠశాల అభివృద్ధికి చేత నివ్వాలని కోరారు. దళిత కాలనీ పలు సమస్యలపై కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని బొచ్చు చిన్ని కృష్ణ తెలిపారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

# ధాన్యం కేటాయింపుల్లో అక్రమాలు?

- రెండు మిల్లుల ధాన్యం ఒకే మిల్లులో నిల్వ
- సుమారు 1200 టన్నుల ధాన్యం మాయం

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ జిల్లాలో రైస్ మిల్లర్లకు ప్రభుత్వ ధాన్యం కేటాయింపుల్లో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. విచిత్రం ఏమిటంటే ఒక ఆవరణలో రైస్ మిల్లు ఒకటే ఉండగా రెండు రైస్ మిల్లులు ఉన్నట్లు పేర్కొని పౌరసరఫరాల శాఖ అధికారులు సర్కార్ ధాన్యం కేటాయింపులు జరపటం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు మూడు రోజుల క్రితం నర్సంపేట డివిజన్ పరిధిలోని ఓ రైస్ మిల్లులో తనిఖీలు జరిగిన సమయంలో వెలుగులోకి వచ్చిన ఆసక్తికర అంశం టాస్క్ ఫోర్స్ అధికారులను సైతం విస్మయపరిచినట్లు తెలిసింది. ఒకే ఆవరణలో రెండు రైస్ మిల్లులు ఉన్నాయనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలకు వెళ్లగా తీరా అక్కడ ఓకే రైస్ మిల్లు ఉందని, రెండు రైస్ మిల్లుల పేరుతో సివిల్ సప్లై అధికారులు కేటాయించిన ప్రభుత్వ ధాన్యం ఒకే రైస్ మిల్లులో నిల్వ ఉందని, మిల్లింగ్ జరుగుతుందని తనిఖీల్లో గుర్తించారని తెలిసింది. అంతేకాదు రెండు మిల్లుల పేర ఒకే రైస్ మిల్లుకు పౌరసరఫరాల శాఖ కేటాయించిన ప్రభుత్వ ధాన్యం నిలువల్లో తేడా కూడా ఉందని, దాదాపు 30వేల బస్తాల ధాన్యం అంటే 1200 టన్నులు ధాన్యం తక్కువగా ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసిందని సమాచారం. అయితే నిబంధనల ప్రకారం అధికారులు ధాన్యాన్ని కేటాయించడానికి ముందు క్షేత్రస్థాయిలో రైస్ మిల్లులను ఫిజికల్ వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. కానీ, ఇక్కడ ఒకే మిల్లు ఉన్నప్పటికీ ఆవరణలో రెండు రైస్ మిల్లులు ఉన్నట్లు సివిల్ సప్లై అధికారులు ధాన్యం కేటాయింపులు జరపటం గమనార్హం.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# తల్లులకు మొక్కులు

- ఘనంగా ప్రారంభమైన మేడారం మినీ జాతర
- మండమెలిగె పండుగతో అంకురార్పణ
- నాలుగు రోజులపాటు వైభవంగా నిర్వహణ
- భారీగా తరలివచ్చిన భక్తులు
- రెండు వందల ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- ములుగు ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో బందోబస్తు
- జాతర విధుల్లో 1000 మంది పోలీసులు..

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క–సారలమ్మ వన దేవతల మినీ జాతర ఘనంగా ప్రారంభమైంది. నేటి నుంచి నాలుగు రోజులపాటు కొనసాగనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఆదివాసీలు సమక్క–సారక్క మహా జాతర నిర్వహిస్తారు. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను జరుపుతారు. ఇవాళ మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మండమెలిగె పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. సమ్మక్క పూజారి సిద్ధబోయిన మునేందర్ ఆధ్వర్యంలో తల్లుల గద్దెలను గ్రామ ఆడపడుచులు శుద్ధి చేశారు. డోలు వాయిద్యాల నడుమ ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోకి దృష్టశక్తులు రాకుండా మామిడి, వేపాకులు, కోడి పిల్లలతో తోరణాలు కట్టి ధ్వజ స్తంభాలకు నిలబెట్టారు. పున్నమి వెలుగుల్లో పూజారులు జాగారం చేయనున్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా లక్షలాదిమంది భక్తులు హాజరయ్యారు. తెలంగాణ, ఏపీతో పాటు ఛత్తీస్‌గఢ్, జార్కండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా నుంచి తరలివచ్చారు. జంపన్న వాగులో స్నానాలు ఆచరించి వన దేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం కానుకగా సమర్పించారు.



మేడారం తరలివస్తున్న భక్తులు



మెడికేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

### 200 బస్సులు.. 1000 మంది పోలీసులు..

మేడారం మినీ జాతరకు జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 5.30 కోట్లతో అన్ని ఏర్పాట్లు చేసింది. హన్మకొండ బస్టాండ్ నుంచి మేడారం వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ 200 ప్రత్యేక బస్సులు సమకూర్చింది. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో ఇద్దరు అదనపు ఎస్పీలు, డీఎస్పీ, 12 మంది సీఐలు, 30 మంది ఎస్సైలతోపాటు మొత్తం 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జంపన్న వాగు వద్ద స్నానాలు ఆచరించే భక్తులు దుస్తులు మార్చుకునేందుకు రూములను ఏర్పాటు చేశారు. ఈనెల 15 వరకు జాతర కొనసాగనుంది.

### మెడికేర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

మేడారం మినీ జాతరలో భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు వరంగల్‌లోని మెడికేర్ జనరల్ హాస్పిటల్ నడుం బిగించింది. ఈమేరకు బుధవారం దవాఖాన ఆధ్వర్యంలో వైద్యులు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని హాస్పిటల్ డైరెక్టర్ ఫాధర్ చిన్నపరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. భక్తులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డ్డాక్టర్ మహేందర్‌రెడ్డి, వైద్యులు డాక్టర్ రాము, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ వినయ్, హాస్పిటల్ కోఆర్డినేషన్ టీం విజయ్, వినయ్, రవీందర్, హాజీ, కార్తీక్, సందీప్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులోని మహాదేవ కన్వెన్షన్ హాల్లో పరకాల, నడికూడ మండలాల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ ఏడాది పాలనలో ఎన్నో పథకాలను అమలు చేశామని, ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. బీఆర్ఎస్, బిజెపి అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

# వేములవాడ టు ధర్మారం

- హత్య మిస్టరిని ఛేదించిన పోలీసులు
- వివరాలు తెలిపిన ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

అక్షర దర్బార్, పరకాల : 2023 లో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు పరకాల పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ బుధవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2023 జూన్ లో శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన వాడికారి బొందమ్మ ఆస్తి పంపకాల్లో తన బిడ్డలకు ఆస్తి ఇవ్వకుండా నిందితుడు ఇంటి రాజిరెడ్డి అడ్డుపడుతున్నాడని నిందారోపణలు చేసింది. దీంతో పగ పెంచుకున్న రాజిరెడ్డి బొందమ్మను ఎలాగైనా అంతమొందించేందుకు కుట్ర పన్నాడు. ఈ క్రమంలో ఎవరూ లేని సమయంలో బొందమ్మను ఇంటికి పిలిపించుకున్న రాజిరెడ్డి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బొందమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని ధర్మారం శివారులోని కెనాల్ వద్ద పడేసి ఆమెపైనున్న బంగారు నగలు తీసుకుని వెళ్లాడు. కాగా, మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శాయంపేట సీఐ రంజిత్ కుమార్, పరకాల సీఐ క్రాంతి కుమార్ టీంలు గా ఏర్పడి నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. సీఐలు, సిబ్బందిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ సతీష్ బాబు సన్మానించి రివార్డ్ అందజేశారు. కార్యక్రమంలో పరకాల ఎస్ఐ శివకృష్ణ, దామెర ఎస్సె అశోక్, శాయంపేట ఎస్సై పరమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

# మాజీ మంత్రి ఎర్రబెల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం

నీటి విడుదలతో ఆనందం వ్యక్తం చేసిన కర్కాల రైతులు

అక్షర దర్బార్,తొర్రూరు : నీటి సమస్యతో ఇబ్బంది పడుతూ పాలేరు (బయ్యన్న) వాగులో నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామ రైతులు ఆందోళన చెందారు. విషయాన్ని కర్కాల రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే అధికారులతో చర్చించి వెంటనే వాగులోకి నీటిని విడుదల చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రైతులు కృతజ్ఞతగా ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు.

# మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతిచెందిన చెందిన బిఆర్ఎస్ నాయకులు తోర్నే శంకర్ రావు, నెమరుగొమ్ముల లక్ష్మణ్ రావు కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారిరువురి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

- పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ సోమేశ్వరరావు

అక్షర దర్బార్,తొర్రూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ పోనుగోటీ సోమేశ్వర రావు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురం, ఖానాపురం, జీకే తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ స్థానాల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తమ్మెర వీరభద్రరావు, కడెం యాకయ్య, ముద్దం వీరారెడ్డి, కడారి జయసింహరెడ్డి, కొత్తూరు రమేష్, మాచర్ల వీరేష్, ముడుపు రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, మయూరి వెంకన్న, మార్క శ్రీనివాస్, చీకటి సోమయ్య, డోనుక సైదులు, గుంటుక వెంకటేష్, గట్టు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సోమేశ్వర రావు

# నెగ్గాల్సిందే..!

- స్థానిక ఎన్నికలపై ప్రధాన పార్టీల గురి
- ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- శ్రేణులను సమాయత్తపరుస్తున్న నేతలు
- క్యాడర్, లీడర్లను కార్యోన్ముఖులను చేస్తున్న ఎమ్మెల్యేలు
- నియోజకవర్గాలు, మండలాల్లో సన్నాహక సమావేశాలు
- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- సర్వం సిద్ధంచేసిన అధికార యంత్రాంగం
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు
- మరికొద్ది రోజుల్లోనే ఎలక్షన్ నోటిఫికేషన్ ..



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నాయి. మరి కొద్ది రోజుల్లోనే నోటిఫికేషన్ రానుంది. ఇదిలా ఉంటే షెడ్యూల్ రాకముందే ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదునుపెట్టే పనిలో పడ్డాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ... ఈసారి పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. షెడ్యూల్ వచ్చే నాటికే గ్రౌండ్ క్లియర్‌గా ఉండాలని, హస్తం జెండా ఎగరవేయటమే లక్ష్యంగా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పావులు కదుపుతున్నారు. ఇక అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోని స్థానిక పోరులో సత్తాచాటాలని బీఆర్ఎస్‌తోపాటు బీజేపీ చూస్తున్నాయి. ప్రధాన పార్టీల నేతలంతా నియోజకవర్గాలు, మండలాలవారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ శ్రేణులను సమాయత్తపరుస్తున్నారు. క్యాడర్, లీడర్లను కార్యోన్ముఖులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఈసీ నుంచి ప్రకటన వెలువడితే... పల్లెల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

**ఏర్పాట్లు పూర్తి..**

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్‌ల పదవీ కాలం గతేడాది జనవరి 31తో ముగిసింది. 2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం అధికారులు, సిబ్బందికి ఈనెల 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లోని ఎన్నికల సిబ్బందికి శిక్షణ కొనసాగుతోంది. ఇప్పటికే ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను ఈసీ గుర్తించింది. ఓటర్ల జాబితా ముసాయిదాను కూడా విడుదల చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీల గుర్తులపై ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. మరోపక్క బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరినందున స్థానిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోటాను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోటా ఖరారైన తర్వాత ఎన్నికల తేదీలపై మరింత స్పష్టతరానుంది. ఈనెల 17న స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయా.. ? లేక పంచాయతీ ఎన్నికలు ఉంటాయా..? అనే దానిపై నేడో రేపో క్లారిటీ రానుంది.



మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

## అధికారులకు హెచ్చరిక

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించను
- తీరు మారకుంటే చర్యలు తప్పవు
- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- పన్ను వసూళ్లు ఆశాజనకంగా లేవని అసంతృప్తి

అక్షరదర్బార్, హన్మకొండ: నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం పన్ను వసూళ్ల పురోగతిపై ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత వారం నిర్వహించిన పన్ను వసూళ్ల తీరు ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే వారంలోగా పన్ను వసూళ్లలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి రోజు పన్ను వసూళ్ల తీరును డిప్యూటీ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలన్నారు. ఆర్వోలు డిప్యూటీ కమిషనర్లు బాధ్యతాయుతంగా పన్ను వసూళ్లు జరిపేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం రూ. 117. 34 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ. 48.27 కోట్లు అనగా 41.4% జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్‌తో పాటు పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్వోలు షేహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ రైస్ పట్టివేత

అక్షరదర్బార్, జనగామ : దేవరుప్పుల మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో అక్రమంగా తరలి స్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా సీజ్ చేసి నిందితుడైన భూక్య రమే ష్‌పై కేసు నమోదు చేశారు. వాహనా న్ని పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు ఎస్ఐ సృజన్ కు మార్ వెల్లడించారు.



వాహనాన్ని పట్టుకున్న పోలీసులు



అక్షరదర్బార్, వరంగల్ : తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్, వరంగల్‌లోని శ్రీ శ్రీనివాస సన్‌షైన్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ వి.నరేష్ కుమార్ మరోమారు మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా తిమ్మాపూర్ ప్రాంతంలోని న్యూ లైఫ్ సొసైటీ లో అనాథ బాలికకు మెడ వెనుక భాగంలో కణితి ఏర్పడింది. క్రమేణా కణితి పరిమాణంతోపాటు నొప్పి కూడా పెరగడంతో మూడేండ్లుగా అవస్థ పడుతోంది. బాలిక పరిస్థితిని గమనించిన ఆశ్రమ నిర్వాహకురాలు రజని నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చూపించగా, పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేసి కణతి తొలగించాలన్నారు. సుమారు రూ. 20 వేలు అవుతుందని తెలియజేయడంతో సన్‌షైన్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ వి.నరేష్ కుమార్‌ని సంప్రదించారు. బాలిక ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉచితంగా పరీక్షలు చేయడంతో పాటు రూ. 20 వేల విలువైన ఆపరేషన్ ఫ్రీగా చేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన తర్వాత బాలిక ఆరోగ్య పరిస్థితి కుదుటపడడంతో డిశ్చార్జ్ చేశామని డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా నరేష్‌కుమార్‌కు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ బాలికకు ఉచిత ఆపరేషన్

**మానవత్వం చాటుకున్న డాక్టర్ వి. నరేష్ కుమార్**




## ఐనవోలు పోలీస్ స్టేషన్ ను తనిఖీ

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయం ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీ ముందుగా స్టేషన్ భవన పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివరాత్రి పండుగ వేళ ఐనవోలు ఆలయంలో బందోబస్త్ వివరాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను సీపీ అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట ఏసీపీ తిరుపతి ఉన్నారు.

## జిల్లాలో రబీ సీజన్లో సాగు చేసిన భూమి ఇదే

**జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్**

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లాలో రబీ సీజన్లో వరి 85,675 ఎకరాల్లోను, మొక్కజొన్న 16,843 ఎకరాల్లోను ఇతర మరియు ఉద్యాన పంటలతో కలిపి 22,670 ఎకరాలు సాగు అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. ఈ సాగు విస్తీర్ణం జిల్లా మొత్తం 1,25,118 ఎకరాలుగా ఉందని ఈ విస్తీర్ణానికి అవసరమైన యూరియా 18,800 టన్నులుగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పటికే మన జిల్లాలో రైతాంగం నవంబర్ మొదటివారం నుంచి ఇప్పటివరకు 10,513 టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మన జిల్లాలో యూరియా నిల్వలు నేటి 2570 టన్నులు నిల్వ ఉందని తెలిపారు. ఇంకా మన జిల్లాకు 5,717 టన్నులు అవసరం ఉందని, ఫిబ్రవరి మార్చి నెలలో రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మన జిల్లాకు మార్క్ ఫెడ్ ద్వారా 2 వేల టన్నులు యూరియా కేటాయించినట్లు తెలిపారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915